# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 298 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.16.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నేడు జయలలిత ఆస్తులు తమిళనాడు సర్కార్ కు అప్పగింత?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

దివంగత ముఖ్యమంత్రి జయలలిత ఆస్తులను తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని ప్రత్యేక న్యాయస్థానం చర్యలు చేపట్టింది,ఫిబ్రవరి 14,15వ తేదీల్లో వాటిని అప్పగిం చాలని, ప్రత్యేక న్యాయ స్థాన న్యాయమూర్తి, హెచ్ ఏ మోహన్, అధికారులను ఆదేశించారు. జయలలిత వద్ద ఉన్న ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో, ఆమె ఆస్తులన్నీ 2004లో కర్ణాటక ప్రభుత్వ ఖజానాకు బదిలీ అయ్యాయి. మొదట తమిళనాడులో ఉన్న కేసును కర్ణాటకకు బదిలీ చేసి, అక్కడ స్వాధీనం చేసుకున్న వస్తువులను కూడా అక్కడికే తీసుకెళ్లారు. ప్రస్తుతం బెంగళూరులోని ప్రభుత్వ ఖజానాలో జయలలిత ఆస్తుల్లో పది వేల చీరలు, 750 జతల చెప్పులు, ఖరీదైన గడియారాలు, బంగారు, వజ్రాల ఆభరణాలు ఉన్నాయి. తాజాగా సీబీఐ కోర్టు జయలలిత నుంచి స్వాధీనం చేసుకున్న 27 కిలోల నగలు, 1562 ఎకరాల భూమిని ఫిబ్రవరి 14- 15 తేదీలలో తమిళనాడు అవినీతి నిరోధక శాఖకు అప్పగిం చాలని ఆదేశించింది. నగలు సహా పత్రాలను తీసుకెళ్లడానికి ఆదేశాలు వచ్చాయి.. దీంతో తమిళనాడు నుంచి ఏసీబీ అధికారులు పెట్టెలతో బెంగళూరుకు రావాలని ఆభరణాలను భద్రంగా తీసికువెళ్లేందుకు తగినంత భద్రత ఉండాలని. ఆభరణాలను అంచనా వేయడానికి అప్రైజర్లు తప్పనిసరిగా హాజరు కావాలని అధికారులు సూచించారు.. ప్రతిదీ సరిచూసుకున్న తర్వాతే వాటిని ఏసీబీ అప్పగిం చాలని కోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించిన భద్రతా పనులను కర్ణాటక పోలీసులు బాధ్యత తీసుకో వాలని ఆదేశించింది.

## నేడు ఢిల్లీ పెద్దలను కలవనున్న సీఎం రేవంత్ రెడ్డి!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, పర్యటిస్తు న్నారు. కాసేపట్లో ఏఐసీసీ నేతలతో ఆయన భేటీ కానున్నారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో పాటు.. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను సీఎం రేవంత్‌రెడ్డి,కలవనున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రం లో చేపట్టిన కులగణన సర్వే నివేదికను హైకమాం డ్‌కు ఆయన సమర్పించను న్నారు. అలాగే మంత్రివర్గ విస్తరణ పై కూడా ఏఐసీసీ నేతలతో చర్చించనున్నా రు. రేవంత్ రెడ్డి. రాష్ట్రంలోని తాజా రాజకీ య పరిస్థితులను వివరిం చనున్నారు. మంత్రుల పనితీరుపై కాంగ్రెస్ అధిష్టా నానికి నివేదిక ఇవ్వనున్నా రు.ఇదిలా ఉంటే కేబినెట్ లోని పలువురికి ఉద్వాసన పలికే ఛాన్స్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతలకు మంత్రి పదవులు దక్కే అవకాశం ఉందన్న గుసగు సలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఢిల్లీ టూర్‌లో భాగంగా పలువురు కేంద్రమంత్రుల ను సీఎం రేవంత్ కలిసే అవకాశం ఉన్నట్టు సమాచారం. మార్చిలో తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో తెలంగాణ




రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించే ఛాన్స్ ఉంది..

## సీఎం చంద్రబాబు గేమ్ స్టార్ట్ చేశాడా?

**అమరావతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి15**

ఇది నా టైం వల్లభనేని వంశీ. ఆరు నెలలుగా డైలీ ఎపిసోడ్‌గా, రేపోమాపో అరెస్ట్ అన్నట్లు గా కొనసాగిన వ్యవహారం కాస్త.. క్లైమాక్స్ వచ్చింది. ఫైనల్‌గా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీని కీలక సెక్షన్లు పెట్టి బుక్ చేసి జైలుకు కూడా పంపిం చారు. టీడీపీ ఆఫీస్ మీద దాడి కేసులో బెయిల్ మీదున్న వంశీని.అదే కేసులో చిన్న ట్విస్ట్ ఇచ్చి మూసేశారు. టైమ్ చూసి మరీ ఎప్పటి నుంచో హాట్ టాపిక్‌గా ఉన్న వంశీ ఎపిసోడ్‌ను తెరమీదకు తెచ్చారు. ఇక వాట్ నెక్స్ట్ అన్నదే ఇంట్రెస్టింగ్‌గా మారింది. వంశీ అరెస్ట్‌తో మిగతా వాళ్లలో గుబులు మొద లైందా? కూటమి సర్కార్ అసలు గేమ్ స్టార్ట్ చేసిందా? ఏపీ పాలిటిక్స్ ఒక్కసారిగా హైవోల్టేజ్ హీట్‌కు చేరుకున్నాయి. అధికార కూటమి దూకుడుతో మరోసారి పొలిటికల్ వెదర్ కాక పుట్టిస్తోంది. ఎలాంటి హడావుడి, హంగామా లీకులు లేకుండా..తెల్లారే సరికే ఓ కీలక నేత అరెస్ట్ వార్త సంచలనం రేపింది. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పొద్దు పొద్దున్నే పోలీస్ కారు ఎక్కించేశారు. గత సర్కార్ హయాంలో ఓవరాక్షన్ చేశారని..ఆడ, మగ తేడా లేకుండా అడ్డగోలుగా మాట్లాడారని.. ఆరోపణలు ఉన్న వాళ్లంతా కూటమి సర్కార్ అధికా రంలోకి రాగానే సైలెంట్ అయిపోయారు. కట్ చేస్తే సడెన్‌గా ఫోకస్ వంశీ వైపు టర్న్ చేశారు.. కేసులు నమోదు అవుతుం డటంతో ముందస్తు బెయిల్ కూడా తెచ్చుకున్నారు. అయితే రెండు మూడు నెలలుగా పెద్దగా



అరెస్టులు, సర్కార్ యాక్షనేం లేకుండా పోయింది. దీంతో తమ మీదున్న కేసుల్లో ఇప్పట్లో అరెస్ట్ అయ్యే అవకాశం లేదను కున్న వాళ్లంతా మెల్లిగా రోడ్డెక్కడం స్టార్ట్ చేశారు. కాస్త హడావుడి కూడా చేయడం మొదలెట్టారు. నిజానికి గత ఆరు నెలలుగా వల్లభనేని వంశీ అరెస్ట్‌పై ఎన్నో ఊహాగా నాలు వినిపించాయి. ఏ క్షణంలోనైనా వంశీని కమ్మేయడం ఖాయమన్న టాక్ వినిపించింది. కానీ టైమ్ చూసి..ఏ పొలిటికల్ హడావుడి లేని టైమ్‌లో కూటమి సర్కార్ సడెన్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చిందన్న చర్చ నడుస్తోంది.

## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది రాణాను భారత్ కు అప్పగించేందుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్?



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

ముంబై ఉగ్రదాడుల్లో నిందితుడిగా ఉన్న తహవ్వూర్ రాణాని భారత్‌కి అప్పగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు. వైట్ హౌస్‌లో ద్వైపాక్షిక సమావేశం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో కలిసి జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ముంబై ఉగ్రవాది దాడి కుట్రదారుల్లో ఒకరైన తహవ్వూర్ రాణా,ను, ప్రపంచంలోని అత్యంత దుర్మార్గులలో ఒకరిని భారతదేశంలో న్యాయం ఎదుర్కొనేందుకు అప్పగిం చడానికి మా పరిపాలన ఆమోదం తెలిపిందని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నానని, డోనాల్డ్ ట్రంప్ అన్నారు.. అతను న్యాయం ఎదుర్కొ నేందుకు భారతదేశానికి తిరిగి వెళ్తున్నాడు” అని ట్రంప్ అన్నారు.ముంబై ఉగ్రవాద దాడుల్లో దోషిగా తేలిన రాణా ప్రస్తుతం అమెరికా లాస్ ఏంజిల్స్

## నేటి నుండి మహా కుంభమేళాకు వందే భారత్ రైలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

ఈనెల 26న మహా కుంభమేళా ముగియ నుంది. కుంభమేళాను సందర్శించలేక నిరాశతో ఉన్న భక్తుల కోసం వందే భారత్ స్పెషల్ ట్రెయిన్ నడపనున్నట్లు అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఉత్తర రైల్వే ఫిబ్రవరి 15, 16 మరియు 17 తేదీల్లో న్యూ ఢిల్లీ మరియు వారణాసి మధ్య ప్రయాగ్‌రాజ్ ద్వారా వందే భారత్ ప్రత్యేక రైలును నడపనుంది. వందే భారత్ ప్రత్యేక రైలు నంబర్ 02252 న్యూఢిల్లీ నుండి ఉదయం 5.30 గంటలకు ప్రయాగ్‌రాజ్ ద్వారా మధ్యాహ్నం 12.00 గంటలకు బయలుదేరి 2.20గంటలకు వారణాసి చేరుకుంటుందని,ఉత్తర రైల్వే విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపింది.తిరిగి వెళ్ళే దిశలో, రైలు నంబర్ 02251 వారణాసి నుండి 3:15 గంటలకు ప్రయాగ్‌రాజ్ 4:20 గంటలకు బయలుదేరి అదే రోజు 23:50 గంటలకు న్యూఢిల్లీ, చేరుకుంటుం దని,ఉత్తర రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్ తెలిపారు. వారాంతంలో కుంభమేళా కు రద్దీ ఎక్కువగా ఉంటుందనిఅంచనా వేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## అన్ని తానై స్వయంగా పర్యవేక్షిస్తున్న మనదేవతల వారసురాలు మంత్రి సీతక్క

### ఒక్క క్షణము విశ్రాంతి లేకుండా సుడిగాలి పర్యటనలు చేస్తూ సమ్మక్క సారలమ్మల దీవెనలు పొందుతున్న సీతక్క


**ములుగు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

ధర్మమే రక్షగా అదిగో కదిలెను మాన్యం బిడ్డ. అలసట లేని నీ జీవిత ప్రయాణం భావితరాలకు స్ఫూర్తిదాయకం. పేదల బ్రతుకులు తెలిసిన తల్లివి నీవేనమ్మ సీతమ్మ. యుగయుగాలు మరువని నీ సేవ జగములేల్ల సాటి రాదు. అవిశ్రాంత నాయకురాలు మంత్రి సీతక్క. ఈరోజు పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ సమ్మక్క సారలమ్మల జాతర మరియు ప్రజల సౌకర్యాలను తానే స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వన దేవతలగా కొలువబడే సమ్మక్క సారలమ్మల దీవెనలు ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజల పై ఉండాలని ప్రార్థించినట్లు తెలియజేశారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అదే విధంగా కొండాయి, ఐలా పూర్ బయ్యక్క పేట లో కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ జాతరకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. రాబోయే జాతర లోపు ఇంకా మరిన్ని నిధులు కేటాయించి, భక్తుల సౌకర్యార్థమై అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. మంత్రి సీతక్క తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల



అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రత్యేకించి సీతక్క అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## ఒలింపిక్స్ ఆతిథ్యానికి భారత్ సిద్ధంఅమిత్



**ఢిల్లీ /హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

దేశంలో 2036 ఒలంపిక్ కు ఆతిథ్యమిచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు.“క్రీడల్లో భారత్ కు ఉజ్వల భవిష్యత్తు ఉంది. భారత్ లో ఒలింపిక్స్ జరిగినప్పుడు మన క్రీడాకారులు పతకాలు గెలుచుకుని త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిస్తారు. 2014లో ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరించినప్పుడు క్రీడల బడ్జెట్ రూ.800 కోట్లు. ఇప్పుడు రూ.3800 కోట్లకు చేరుకుంది.” అని అమిత్ షా పేర్కొన్నారు.

## ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలి: కవిత

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్ : ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగుతుండటం కేసీఆర్ చలవేనని చెప్పారు.గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. ఖమ్మంలో పేరుకే ముగ్గురు మంత్రులు ఉన్నారని అభివృద్ధిలో మాత్రం వీరు చేసిందేమీ లేదని కవిత విమర్శించారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు. టీడీపీ, బీజేపీ పొత్తులో ఉండటం వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని కవిత అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతి వస్తే తెలంగాణకు చాలా నష్టమని చెప్పారు. కేంద్రం అనుమతి లేకుండానే ఏపీలో ప్రాజెక్టులు కడుతున్నారని అన్నారు. కళ్ల ముందే నీళ్లు వెళ్లిపోతున్నా సీఎం సొంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. పోలవం ఏడు మండలాల కోసం తాము ఎంతో పోరాటం చేశామని చెప్పారు.

## అమరావతి పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు భేటీ

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

భేటీలో పాల్గొన్న నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాస్, చింతమనేని, అశోక్‌బాబు, జవహర్. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై నేతలతో సీఎం చర్చ.. నేరస్థులు రాజకీయాల్లో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు. ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని చంపి ఇప్పుడు కొత్తదారులు వెతుకుతున్నారు అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించాలనేది వారి తాపత్రయం స్వార్థప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేస్తారు నా దళితులు.అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు వాళ్లు అటవిక పాలనలోనే దాడులు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయి..వేం ప్రజాస్వామ్యవాదులం. చట్టబద్ధంగానే పరిపాలన సాగిస్తాం సీఎం చంద్రబాబు.



# వ్యసనాలకు బానిసైన కొడుకుని చంపిన తల్లి



**ప్రకాశం జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

వ్యసనాలకు బానిసైన కొడుకును చంపిన తల్లి. ఆటో డ్రైవర్ కు సుపారీ ఇచ్చి హత్య. ముక్కలుగా నరికి మూటల్లోకి నింపిన తల్లి లక్ష్మీ. పంటకాల్వలో మూటలు పడేసిన లక్ష్మీ. కాల్వగట్టుపై రక్తపు మరకలు చూసి స్థానికుల బెంబేలు.. పోలీసులకు సమాచారమిచ్చిన స్థానికులు పోలీసుల విచారణలో నేరం అంగీకరించిన లక్ష్మీ.. కందం శ్యామ్ ను ఇద్దరు సోదరులు, మరో వ్యక్తి సాయంతో హత్య చేసిన తల్లి లక్ష్మీ.. అన్న సుబ్రహ్మణ్యాన్ని ప్రశ్నించడంతో వెలుగులోకి వచ్చిన హత్య.. శ్యామ్ మృతదేహానికి ఇవాళ పోస్టుమార్టం..

# నూతన చైర్మన్. గా ఎన్నికైన స్వప్నను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని మంతన్ గౌడ్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన చైర్మన్ గా ఎన్నికైన స్వప్నను శాలువాతో సత్కరించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ సందర్భంగా వారు పాఠశాలను తనిఖీ చేశారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులకు దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9 కేజీల గంజాయి పట్టివేత

**నివాస్ న్యూస్ నర్సంపేట**

ఖానాపూర్ ఎస్ ఐ . రఘుపతి తన సిబ్బంది అయిన .వీరస్వామి. సంతోష్ చందర్ లతో పాటు ఖానాపూర్ శివారు లో వాహనాల తనికి చేస్తుండగా, అందజ మధ్యాహ్నం 03:00 గంటల సమయం లో ఒక ప్రైవేటు వాహనం నుండి ముగ్గురు వ్యక్తులు బ్యాగులు వేసుకొని ఎఫ్ సి ఐ గోడౌన్ ల వైపు వెళ్తుండగా వారిని గమనించి ఎస్ ఐ ,తన సిబ్బంది వారిని వెంబడించి వారి వివరాలు తెలుసుకోగా,

1. అస్వద్ హుస్సేన్,ఏజ్ :20 హాసన్ నగర్, అత్తాపూర్, హైదరాబాద్,
2. వెూహిత్ కువూర్ ఆశోక్ యాదవ్:19 ,పోచమ్మ బస్తి,జిన్నారం, బొల్లారం,హైదరాబాద్.
3. అమిత్ కుమార్ లాల్ బహదూర్ రామ్,age: 24 సవత్సరాల , పోచమ్మ బస్తి, జిన్నారం, బొల్లారం, హైదరాబాద్.

అని తెలిపి వారి వద్ద ఎండు గంజయి సుమారు 09కీ లోలు వరకు ఉంది అనగా వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో విచారించగా వారు జల్సాలకు, తాగుడుకు బానిస అయ్యి, ఒరిస్సా లోని బరంపూర్ నుండి బొల్లారం లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్న వారి ద్వారా గంజాయి త్రాగడం అలవాటు అయ్యింది అదే



విధంగా, హైదరాబాద్ లో గాంజాయి కి రేటు ఎక్కువగా ఉండటం తో బరంపూర్ లో తక్కువ రేటు కి దొరుకుతుండటం తో, అక్కడ తక్కువ రేటు కి కొని ఇక్కడ ఎక్కువ రేటు కి అమ్మి మన జల్సాలకు వాడుకోవచ్చు మరియు తాగవచ్చు అని, 10.02.2025 నాడు ఆ ముగ్గురు సికింద్రబాద్ లో ట్రెయిన్ ఎక్కి బరంపూర్, ఒరిస్సా రాష్ట్రం వెళ్లి అక్కడ రెండు రోజులు ఉండి అందజ 9 కీ లు 6000/- లకు కేజీ చొప్పున కొని, నిన్న అనగా 14.02.2025 నాడు రైల్వే స్టేషను లలో పోలిసు తనికి లు ఎక్కువగా ఉన్నాయని మహబూబబాద్ రైల్వే స్టేషను లో దిగి ప్రైవేటు వాహనం లో వెళ్తుండగా ఖనాపూర్ శివారు లో మధ్యహం పోలిసు వారు వాహనాలు తనికి చేస్తుండగా మమ్మల్ని పట్టుకుంటారని దిగి పారిపోతుండగా పట్టుకున్నారని తెలిపినారు.పంచుల సమక్షంలో, తూకం వేసే అతని సహాయం తో అట్టి గంజాయి 5 ప్యాకెట్ లలోని దానిని తూకం వేయగా 8.810 కేజీ లు ఉండగా, దాని విలువ రూ .2,20,250/- కలదు. వారి వద్ద నుండి గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు సీజ్ చేయనైనది అని దుగ్గొంది సీఐ ఏం .సాయి రమణ తెలపనైనది.

# బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల పైన నిఘా ఉంచాలి

## వ్యవసాయ అధికారుల పైన చర్య తీసుకోవాలి

## గవర్నర్ కి లేఖ రాస్తానని స్పష్టీకరణ

## మొక్కజొన్న రైతులకు నష్ట పరిహారంగా లక్ష యాభై వేలు చెల్లించాలి

## డిమాండ్ చేసిన ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు.. కొర్స నర్సింహా మూర్తి





**నూగూరు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

గవర్నర్ కి లేఖ రాస్తానని స్పష్టీకరణ. వ్యవసాయ అధికారుల పైన చర్యలు తీసుకోవాలి. ఒప్పంద వ్యవసాయం పేరుతో విదేశీ విత్తన బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీ రైతులను నట్టేట ముంచుతున్నాయని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాండ్ మొక్కజొన్న వ్యవసాయం అంటే కంపెనికి రైతులకు మధ్య జరిగే ఒప్పందం అన్నారు. కానీ రైతులకు కంపెనికి మధ్య దళారులు ఎందుకని నర్సింహా మూర్తి అన్నారు. శనివారం బర్లగూడెం, మొరుమూరు గ్రామపంచాయతీ లకు చెందిన రైతులు ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ని కలిసి తమ గోడు వెళ్ళబుచ్చినట్లు ఆయన మీడియా కు తెలిపారు. ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మాట్లాడుతూ హై టెక్ మొక్కజొన్న విత్తనాలు రైతులకు ఇచ్చి హై టెక్ మోసం చేశారని అన్నారు. హై టెక్ మొక్కజొన్న విత్తనం 250 ఎకరాల్లో సాగు చేస్తే గింజలు ఎక్కలేదని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎకరానికి నాలుగు నుండి ఐదు టన్నులు దిగుబడి వస్తుందని వెంకటాపురానికి చెందిన ఒక దళారీ విత్తనాలు ఇచ్చినట్లు రైతులు తెలుపుతున్నట్లు వివరించారు. కానీ క్షేత్ర స్థాయిలో ఒక్క టన్ను కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారని తెలిపారు. ఏజెన్సీ ని ఒక ప్రయోగ శాలాగా మార్చి విదేశీ నూతన వంగడాలను ఇక్కడ ప్రయోగం చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త వంగడాలను ఇక్కడ భూముల్లో ట్రైయల్ వేసి సక్సెస్ అయితే మళ్ళీ విదేశాలకి తీసుకుళ్తున్నారని పేర్కొన్నారు. అక్కడి దేశాల్లో ఈ విధంగా భూముల్లో ప్రయోగాలు చేయడం చట్ట విరుద్ధం అన్నారు. ఇండియా లో మారుమూల ప్రాంతాలను ఎంచుకొని విత్తన చట్టాలకు విరుద్ధంగా రైతుల చేత ప్రయోగాలు చేపించడం నేరం అన్నారు. అమాయక రైతులను ప్రతియేటా మొక్కజొన్న పేరుతో కోట్ల రూపాయలకు ముంచు తున్నారన్నారు. డీలర్స్ రైతుల దెగ్గర పట్టా జిరాక్స్ లు, ఆధార్, బ్యాంక్ అకౌంట్స్ తీసుకొని కంపెనీ ఇచ్చే కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ధ్వజం మెత్తారు.కమిషన్స్ కోసం విజయంతం గాని విత్తనాలను రైతులకు అంటగట్టి కోట్ల రూపాయలు దళారులు కూడగట్టు కోవడం పైన ఆయన మండిపడ్డారు. విజయవంతం అయిన విత్తనాలు ఇస్తే దళారులకు పెద్దమత్తం లో డబ్బులు రావని ఈ అఘాయిత్యానికి పాల్పడుతున్నట్లు తెలియజేసారు. ఫెయిల్ అయిన విత్తనాల ద్వారా వచ్చే కోట్ల రూపాయల కోసం ఈ దారుణాలకు ఒడిగడుతున్నట్టు వివరంచారు. రైతుల భూములను రైతులకే తెలియకుండా తీసుకొని వాళ్ళ భూముల్లో వాళ్లనే కూలీలను చేసి శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ అధికారులు చేతివాటం చూపెట్టబట్టే దళారులు మోసాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నకిలీ విత్తనాలు తెచ్చి రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తూ ఉంటే వ్యవసాయ అధికారులు నిద్ర పోతున్నారా అని నిలదీశారు. వ్యవసాయ అధికారుల అలసత్వం కారణంగానే కొన్నేళ్లుగా ఈ అక్రమ ఒప్పంద వ్యవసాయం జరుతొందని అన్నారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్, కమిషనర్ ఆపైన సెక్రెటరీ వీళ్లందరి పైన వ్యవసాయ మంత్రి వీళ్లంతా ఏమి చేస్తూ ఉన్నట్టని ప్రశ్నించారు. అధికారుల అలసత్వం కారణంగానే ఇలాంటి మోసాలకు అవకాశం ఏర్పడుతులోందని అన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు, నకిలీ ఎరువులు రైతులకు అంటగట్టి రైతుల ఆత్మ హత్యలకు కారకులు అవుతున్నారని అన్నారు. ఎద్దేడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అని అన్నారు. వ్యవసాయ శాఖా అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దివాకర టి ఎస్ ని కోరినారు. ఎకరానికి లక్ష యాభై వేల రూపాయలు నష్టపరిహారం, ఎకరానికి యాభై వేల రూపాయలు భూమి కౌలు కంపెనీ నుండి ఇప్పించాలని నర్సింహా మూర్తి డిమాండ్ చేశారు. నకిలీ విత్తన చట్టం 1966 ప్రకారం కంపెనీ పైన, దళారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ ని కోరినారు. ఎస్సి ఎస్టీ కమిషన్ కి, మానవ హక్కుల కమిషన్ కి, రాష్ట్ర గవర్నర్ కి త్వరలోనే లేఖ రాయనున్నట్లు నర్సింహా మూర్తి ప్రకటించారు. బర్లగూడెం, మొరుమూరు రైతులు పాల్గొన్నారు..

# తుళ్లూరులో క్యాన్సర్ ఆసుపత్రికి హీరో బాలకృష్ణ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

అమరావతి రాజధాని పనుల్ని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న వేళ తన వంతుగా సీఎం చంద్రబాబు కు మాట ఇచ్చేసారు. తెలు గుదేశంనేత బాలకృష్ణ, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరిం చనున్నామని,ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. ఇవాళ పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ తెలిపారు. పీడియాట్రిక్ వార్డు, ఐసీ యూను ప్రారంభించడం సంతోషంగా ఉందని బాలకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. క్యాన్సర్‌తో ఎంతో మంది బాధపడుతున్నారు. ఇప్పటివరకు 200 మంది చిన్నారులకు బోన్ మార్పిడి చేశామని, ఆర్థిక స్థోమత లేని



వారికి వైద్యం అందించడమే మా బసవతారకం ఆస్పత్రి లక్ష్యమని, బాలకృష్ణ తెలిపారు.

# భర్త సెక్సువల్ టార్చర్ తట్టుకోలేక భార్య ఆత్మహత్య

**విశాఖపట్నం జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

విశాఖ గోపాలపట్నంలోని వెంకటాపురంలో భర్త సెక్సువల్ టార్చర్ భరించలేక ఆత్మహత్య చేసుకున్న భార్య వసంత మొబైల్ లో పోర్న్ వీడియోస్ చూపిస్తూ లైంగికంగా వేధింపులు గురి చేస్తున్నాడని అక్కకు చెప్పిన వసంత ప్రతిరోజు లైంగికంగా బలం కోసం టాబ్లెట్లు వాడి సెక్సువల్ గా టార్చర్ పెడుతున్నాడు అంటూ కన్నీళ్లు పెట్టుకుంటూ ఫోన్లో సమాచారం ఇచ్చి ఆత్మహత్య చేసుకున్న వసంత సంవత్సరం నుండి పోర్న్ వీడియోలలో ఉన్నట్లు లైంగికంగా ఉండాలని వేధించిన వసంత భర్త నాగేంద్రబాబు బంధువులందరికీ నాగేంద్రబాబు ఫోన్ చేసి వసంత లైంగిక జీవితానికి పనికిరాదంటూ చెప్పడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న వసంత వసంత ఆత్మహత్య చేసుకోవడంతో పోలీసులకు లొంగిపోయిన భర్త నాగేంద్రబాబు, అతని తండ్రి పోర్న్ సైట్స్ పై బ్యాన్ ఉన్న వీడియోస్ ఎక్కడివి అనే కోణంలో విచారణ చేస్తున్న పోలీసులు భార్య వసంతను సెక్సువల్ గా టార్చర్ చేయడానికి చూసిన పోర్న్ వీడియోలుపై విచారణ చేయడానికి నాగేంద్రబాబు సెల్ ఫోన్ సీజ్ చేసిన పోలీసులు తమ కుమార్తెను లైంగికంగా బలవంతం చేసి హత్య చేశారని ఆరోపించిన వసంత తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు నాగేంద్ర బాబుకు అతని తల్లి సహకరించే విధంగా మాట్లాడేదని ఆరోపణలు చేస్తున్న వసంత కుటుంబ సభ్యులు పరారీలో నాగేంద్రబాబు తల్లి తమ్ముడు. గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు విశాఖలోని గోపాలపట్నం మహిళ మృతి కేసులో వెలుగులోకి భర్త అఘాయిత్యాలు భర్త నాగేంద్రను ఈ నెల 28వరకు రిమాండ్‌కు విధించిన కోర్టు విశాఖ సెంట్రల్ జైల్ కు నాగేంద్రను తరలించిన పోలీసులు నాగేంద్ర మొబైల్?ను ఓపెన్ చేసిన పోలీసులు



నాగేంద్ర మొబైల్?లో పోర్న్ వీడియోలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు గూగుల్ హిస్టరీలో పోర్న్ సైట్స్ ఓపెన్ చేసి చూస్తున్నట్లు గుర్తించిన పోలీసులు శృంగార సామర్థ్యం పెంచుకునేందుకు మందుల కోసం గూగుల్‌లో నాగేంద్ర సెర్చ్ నవ వధువు మృతిపై బంధువులు పలు అనుమానాలు భర్తే చంపేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు డ్రామాలంటున్న యువతి బంధువులు నాగేంద్ర మొబైల్ ని రికవరీ కోసం ల్యాబ్ కి పంపిన పోలీసులు నాగేంద్రను తిరిగి కస్టడీలోకి తీసుకునే ఆచనలో పోలీసులు.


# హైదరాబాద్, కొండాపూర్ కొత్తగూడ ప్రభుత్వ పాఠశాల ముందు విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

మిడ్ డే మీల్స్ భోజనంలో పురుగులు, కల్తీ అహరం విద్యార్థులకు అందిస్తున్నారని ధర్నా చేసిన విధ్యార్థులు తల్లిదండ్రులు తరచూ భోజనంలో పురుగులు,రాళ్లు ఉడికి ఉడకని భోజనం తింటూ ఆసుపత్రి పాలవుతున్న చిన్నారులు గత కొంతకాలంగా తరచూ అనారోగ్యానికి గురైతున్న విద్యార్థులు అనారోగ్యానికి కారణం కల్తీ అహరం అని తేలిపిన వైద్యులు మిడ్ డే మిల్స్ కాంట్రాక్టర్ ను తొలగించాలని డిమాండ్ చేస్తున్న తల్లిదండ్రులు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి మార్పు లేకపోవడంతో స్కూల్ ఎదుట ధర్నాకు దిగిన తల్లిదండ్రులు

# విశాఖ 'మెట్రో' చకచకా భూసేకరణకు అడుగులు




**విశాఖపట్నం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం 'విశాఖ మెట్రో'పై దృష్టిసారించడంతో కార్యాచరణకు వేగంగా అడుగులు పడుతున్నాయి. 'డబుల్ డెక్కర్' తరహాలో ముందుకు వెళ్లాలని నిర్ణయించిన కూటమి ప్రభుత్వం భూసేకరణకు చర్యలు తీసుకుంది. మొదటి దశలో మూడు కారిడార్లలోని 46.23 కిలోమీటర్లలో దీన్ని నిర్మించనున్నారు. ఇందుకు 99.75 ఎకరాల భూమి అవసరమని మెట్రో రైల్ కార్పొరేషన్ గుర్తించింది.ఆ మేరకు వివరాలను కలెక్టరేట్ కు పంపించారు.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీ కార్మికులకు డ్రైవర్లకు నెల నెల జీతాలు ఇవ్వాలి

**నివాస్ న్యూస్/ నారాయణఖేడ్..**

నారాయణఖేడ్, మున్సిపాలిటీ డ్రైవర్లకు,జీవో ప్రకారం 19500 జీతం ఇవ్వాలి, మున్సిపల్ డ్రైవర్లకు 19500 జీతం ఇవ్వాలని మున్సిపల్ సిఐటియు,యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటి నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్, మాట్లాడుతూ గతంలో సిఐటి యూనియన్ ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు అనుగుణంగా, మున్సిపాల్ డ్రైవర్లకు వేతనాలు పెంచాలని ఉద్యమాలు చేయడంతో గత ప్రభుత్వం 11/06/2021లో జీవో 60 మరియు జీవో 14 తీసుకురావడం జరిగింది.ఈ జీవోను, అన్ని మున్సిపాలిటీలో అమలు చేస్తున్న పరిస్థితి ఉంది. కానీ నారాయణఖేడ్ మున్సిపాలిటీలో అమలు చేయడం లేదని వెంటనే అమలు చేసి వాళ్లకు వేతనాలు 19500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు రిటర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ తర్వాత సగం జీతం వచ్చే విధంగా చూడాలని మరణిస్తే మట్టి ఖర్చులు ప్రమాద బీమా లాంటివి అమలు చేయాలని అన్నారు.రిటైర్మెంట్ అయిన తర్వాత వారి కుటుంబానికే ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే మున్సిపల్ లో పనిచేసే కార్మికులకి, డ్రైవర్, కి ప్రతినెల సబ్బులు సరుపులు ఇవ్వాలని నల్లమల రమేష్ తెలిపారు. డ్రైవర్లకు గత రెండు సంవత్సరాల నుండి ఇవ్వడంలేదని



వారికి కూడా సబ్బులు సరుపులు, ఇవ్వాలని అలాగే మున్సిపల్ కార్మికులకు, రెగ్యులర్గా సర్కులు,ఇవ్వాలని పెండింగ్లో ఉన్న రెండు నెలల సబ్బులు సరుపులు,వెంటనే అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగయ్య సాయిలు రవి సాయిలు విఠల్ గోపాల్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నూతన ఇంచార్జి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి గా మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. ఈమె మధ్యప్రదేశ్ లోని మాండ సౌరు, లోక్ సభ స్థానం నుంచి 2009-14 మధ్య ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్‌ను నియమిస్తూ కేసీ వేణు గోపాల్ శుక్రవారం రాత్రి ఉ త్తర్వులు జారీ చేశారు. రాహుల్ టీమ్‌లో మీనాక్షి నటరాజన్ కీలకం గా ఉన్నారు. తెలంగాణతో పాటు.. పలు రాష్ట్రాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌ల ను ప్రకటించింది, ఏఐసీసీ. మధ్యప్రదేశ్‌కు చెందిన మీనాక్షి నటరాజ న్.. కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి పని చేస్తూ వచ్చారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ వింగ్ లలో అలాగే.. ఏఐసీసీ లో కీలక బాధ్యతల్లో పనిచేశారు. మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ టీమ్ సభ్యురాలిగా గుర్తింపు పొందారు. అలాగే, హిమాచల్‌ప్రదేశ్, చండీగఢ్ కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంఛార్జిగా రజనీ పాటిల్‌బీ హరియాణా- బీకే హరిప్రసా ద్, మధ్యప్రదేశ్ - హరీశ్ చౌదరి, తమిళనాడు, పుదుచ్చేరి- గిరీశ్ చోడాం కర్‌బీ ఒడిశా - అజయ్ కుమార్ లల్లూ, జారండ్ - కె.రాజు తో పాటు.ల మణిపుర్, త్రిపుర, సిక్కిం, నాగాలాండ్ - సప్తగిరి శంకర్ ఉల్కా, బిహార్ -కృష్ణ అల్లవారులను నియమిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికా ర్జున ఖర్గే నిర్ణయించినట్లు శుక్రవారం రాత్రి ఏఐసీసీ ఓ ప్రకటనలో వెల్లడించింది.

# వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ




**పటాన్‌చెరు: ఫిబ్రవరి 15 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బీరంగూడ సాయి కాలనీలో జరిగిన వివాహ వేడుకలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. సంగీతం మల్లేశం కుమార్తె వివాహానికి హాజరైన ఎంపీ, వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో సంతోషకరమైన క్షణాలను గడిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎడ్ల రమేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను పంచుకున్న వైన్స్ షాప్ యాజమానులు




**నివాస్ న్యూస్ నారాయణఖేడ్ ప్రతినిధి ఫిబ్రవరి 15**

ఎక్కడబడితే అక్కడ తాగినోళ్లకు తాగినంత గ్రామాలలో మందు మస్తుగా దొరుకుతుంది.నారాయణఖేడ్ పట్టణ,మండల పరిధిలో ఏ గ్రామాల్లో చూసిన ఏ సందులో చూసిన బెల్టు షాపు లే దర్శనమిస్తున్నాయి.పోద్దు మాపు తేడా లేకుండా ఎప్పుడు తెరిసే ఉంటాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రయత్నిస్తామని ప్రకటించిన వాటి నిర్వాహకులు మాత్రం డోంట్ కేర్ అంటున్నారు.మండల కేంద్రంలో నాలుగు వైన్ షాపులు నిర్వహిస్తున్నారు.బెల్ట్ షాపు యజమానులతో కుమ్మక్కై దందాజోరుగాకొనసాగిస్తున్నారు. గ్రామాలను పంచుకొని మద్యం అమ్మకాలకు సంబంధించిన ఒప్పందాలను చేసుకుంటున్నారు.దర్జాగా బహిరంగంగానే బెల్ట్ షాపు నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలను కొన సాగిస్తున్నారు.సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నారాయణఖేడ్ మండల కేంద్రంలో ఎంతోమంది కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తూ ఉంటారు. వారి అలసటను ఆసరాగా చేసుకుని కొందరు బెల్టు షాపు నిర్వాహకులు అందిన కాడికి దోచుకుంటున్నారు.కోడి కూయక ముందే క్వాటర్ చుక్కలు అన్న చందంగా నారాయణఖేడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాప్ దందా జోరుగా కొనసాగిస్తున్నారు.ఇప్పటివరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడం పట్ల ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.కొందరు నిర్వాహకులు ఉదయం 6 గంటల నుండి బెల్ట్ షాపులు తెరిసే ఉంచడం ఇంత జరుగుతున్న కూడా సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం బెల్టు షాపు నిర్వాహకుల ఆగడాలు రెచ్చిపోతున్నాయి అనే విమర్శలు వినిపిస్తున్నాయి.వైన్స్ షాప్ లో దొరకని ఐబీ కోటర్ కింగ్ ఫిషర్ లైట్ బీర్ మొదలైన బ్రాండ్ మందు బెల్ట్ షాప్ లో దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూన్నా బెల్టు షాపు నిర్వాహకులపై సంబంధిత ఉన్నత అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.


# బిజెపి గిరిజన మోర్చ ఆద్వర్యంలో ఘనంగా సేవలాల్ జయంతి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతిని జిల్లా పార్టీ కార్యాలయంలో చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాడ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్,జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి,ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శులు జాటోత్ మోహన్, భట్టు రమేష్,వైరా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌నెల్లూరికోటేశ్వరరావు,జాటోతుమధు,భూక్య బాలాజీ, మహేందర్,హరిలాల్,ధనియాకులవెంకటనారాయణయాదవ్,రేఖ సత్యనారాయణ, రుద్రగాని మాధవ్,నాగరాజు,దీకొండ శ్యామ్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు విద్యుత్ ఉండని సరఫరా ప్రాంతాలు



**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్**

16.02.2025 ఆదివారం. ఫీడర్ మెయింటెనెన్స్ సమ్మర్ యాక్షన్ ప్లాన్ కారణంగా కింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లేదు. ఈ క్రింది ఫీడర్లపై పి . ఎం.ఐ పనిచేస్తుంది

1) చెర్లాపల్లి నుండి 11 కెవి రాంపల్లి ఫీడర్ ఎస్ఎస్ -5 సబ్‌స్టేషన్ ఉదయం 11:30 నుండి 01:00 వరకు, కవర్ చేసిన ప్రాంతాలు: రాంపల్లి పారిశ్రామిక ప్రాంతం

2) 11 కెవి శ్రీ నగర్ ఫీడర్ రాంపల్లి సబ్‌స్టేషన్ నుండి మధ్యాహ్నం 03:00 నుండి 04:30 వరకు, కవర్ చేయబడిన ప్రాంతాలు: రాంపిగా చెర్లాపల్లి రోడ్, రాంపల్లి పారిశ్రామిక ప్రాంతం, డిఎస్ఆర్ కాలనీ, సాయి నగర్.

ధన్యవాదాలు / అభినందనలు. ఎస్ . మురళీకృష్ణ ఏ ఏ ఈ/ఓ పి/కీసర ఎస్ ఈ/ఓ పి/హెచ్ బి జి, డి ఈ/ఓ పి/కె ఎస్ ఆర్, ఏ డీ ఈ/ఓ పి/కె ఎస్ ఆర్ కు సమర్పించిన కాపీ .

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్ధిని గెలిపించు కోవాలి

## బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ - సోల్తి సారయ్య గౌడ్



**నివాస్ న్యూస్ నర్సంపేట**

పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని ఏర్పాటు చేసిన సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులతో పాటు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ - సోల్తి సారయ్య గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలలో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలసర్చిన అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం నర్సంపేట నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి నీలారపు నరేందర్ యాదవ్, నియోజకవర్గ నాయకులు సాంబరాతి మల్లేశం, ఖానాపూర్ మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కందికొండ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 1వ వార్డు లో పలుచోట్ల మట్టి రోడ్ల మరమ్మతు పనులు మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు చేయించిన తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం



**నివాస్ న్యూస్ నర్సంపేట**

రెండు నెలల క్రితం మాదన్నపేట రోడ్డు చర్చి నుండి ఎంసీపీ ఐ (యు ) కాలనీ వాసులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పలుసార్లు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు.- మునిసిపల్ అధికారులకు తెలియజేయగానే డిసెంబర్ నెలలో రెండు సిమెంట్ పైపులు చర్చి దగ్గర వెయ్యడం జరిగింది.. కానీ జెసిబి రిపేర్ ఉండడం వల్ల రోడ్డు మరమ్మతు చేయించి సిమెంట్ పైపులు వేయడం నిలిపివేయడం జరిగినది అని అన్నారు .- ప్రజలు ఇబ్బంది పడుతున్నాడంతో అట్టి పైపులను వెంటనే వేసి మరమ్మతులు చేయాలని మున్సిపల్ ఏ ఈ ని శానిటేషన్ ఇన్స్పెక్టర్ గారికి సమాచారం ఇవ్వడంతో.. వెంటనే జెసిబి పంపించడంతో రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డు మరమతు చేయించి..వర్షపు నీరు సజావుగా పోవుటకై సిమెంట్ పైపులు వేయడం జరిగింది అని అన్నారు.. అదే విధంగా గతంలో 1వ వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ వేశారు కానీ ఎం సి పి ఐ యు గుడిసె వాసుల దగ్గర మరియు కొన్ని చోట్ల వెయ్యలేదు నాకు సమాచారం ఇవ్వగా..- మిషన్ భగీరథ ఏ ఈ తో మాట్లాడి ఎక్కడైతే మిషన్ భగీరథ పనులు జరగలేదో అక్కడ కొత్త పైప్ లైన్లు వేయించడం జరిగింది అని వేసవి కాలంలో వారికి ఎలాంటి నీటి కొరత లేకుండా చేస్తాం అని తెలియచేశారు. ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి ధన్యవాదాలు తెలుపుతూ.. సంతోషం వ్యక్తం జరిగింది స్థానిక కౌన్సిలర్ ప్రజలతో మాట్లాడుతూ మీకు ఎలాంటి అవసరం ఉన్న మీ ముందు ఉంటానని ఒక అన్నగా ఒక తమ్ముడిగా మీలో ఒక కుటుంబ సభ్యునిగా ఉంటానని వార్డ ప్రజలకు తెలియజేయడం జరిగింది

# భారత్‌నూ వదిలిపెట్టం తమ ఉత్పత్తులపై భారత్ ఎలా సుంకాలను విధిస్తే.. తామూ అలానే ప్రతీకార సుంకాలు వేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**



ప్రధాని నరేంద్ర మోదీ ముందే ఆయన ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టారు. అమెరికా పర్యటనలో భాగంగా శు క్రవారం వైట్‌హౌజ్‌లో ట్రంప్‌తో మోదీ సమావేశమయ్యారు. వాళ్లు ఎంత పన్ను వేస్తే.. మేమూ అంతే విధిస్తాం ప్రధాని మోదీ సమక్షంలోనే తేల్చిచెప్పిన డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌజ్‌లో ఇరువురు దేశాధినేతల కీలక సమావేశం భారత్‌కు ఎఫ్-35 యుద్ధ విమానాలు విక్రయిస్తాం తహవ్వుర్ రాణానూ అప్పగిస్తామని ట్రంప్ ప్రకటన అక్రమ వలసదారులను వెనక్కు రప్పిస్తాం: మోదీ వాషింగ్టన్ తమ ఉత్పత్తులపై భారత్ ఎలా సుంకాలను విధిస్తే.. తామూ అలానే ప్రతీకార సుంకాలు వేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ముందే ఆయన ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టారు. అమెరికా పర్యటనలో భాగంగా శు క్రవారం వైట్‌హౌజ్‌లో ట్రంప్‌తో మోదీ సమావేశమయ్యారు. పలు ద్వైపాక్షిక, వాణిజ్య అంశాలపై చర్చించిన తర్వాత ఇరువురూ ఉమ్మడిగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'ఇండియా మా ఉత్పత్తులపై ఎలా సుంకాలు విధిస్తే.. మేమూ అలానే విధిస్తాం. భారత్‌తో పరస్పర సుంకాలు ఉంటాయి' అని పేర్కొన్నారు. కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ విధిస్తున్న దిగుమతి సుంకాలు చాలా అన్యాయం, ఎక్కువగా ఉన్నాయని అన్నారు. భారత్‌కు అతిపెద్ద చమురు, గ్యాస్ సరఫరాదారుగా అమెరికా మారగలిగే ఒక ఒప్పందాన్ని చేసుకుంటున్నట్టు ప్రకటించారు. భారత్‌తో వాణిజ్య లోటును తగ్గించడంలో ఇది భాగమని చెప్పారు. ఈ ఏడాది నుంచి భారత్‌కు ఆయుధ విక్రయాలు కొన్ని బిలియన్ డాలర్లు పెరిగుతాయని, ఎఫ్-35 ఫైటర్ జెట్లను సైతం భారత్‌కు సరఫరా చేస్తామని ప్రకటించారు. తహవ్వుర్ రాణాను అప్పగిస్తాం ఇస్లామిక్ ఉగ్రవాద ముప్పును ఎదుర్కొనేందుకు భారత్, అమెరికా కలిసి పని చేయనున్నట్టు ట్రంప్ చెప్పారు. 26/11 ముంబై పేలుళ్ల నిందితుడు తహవ్వుర్ రాణాను వెంటనే భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపినట్టు ప్రకటించారు.

డాలర్‌తో ఆటలాడితే వాణిజ్య యుద్ధమే

డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీ తీసుకురావాలని బ్రిక్స్ దేశాలు ఆలోచిస్తున్నాయనే వార్తలపై ట్రంప్ ఘాటుగా స్పందించారు. మోదీతో భేటీకి ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బ్రిక్స్ ఒక చెడ్డ ప్రతిపాదనను తెచ్చింది. దీనిని ఎవరూ అంగీకరించరు. డాలర్‌తో ఆటలాడితే 100 శాతం సుంకాలు విధిస్తానని నేను చేసిన హెచ్చరికతో ఇప్పుడు ఆ ప్రతిపాదన గురించి మాట్లాడేందుకు వారు(బ్రిక్స్ దేశాలు) భయపడుతున్నారు. ఒకవేళ ఈ ప్రతిపాదనను అమలు చేయాలని వారు అనుకుంటే మళ్లీ నా దగ్గరకు వచ్చి సుంకాలు వద్దని అడుక్కోవాల్సి వస్తుంది. ఈ మాట నేను చెప్పిన మరుక్షణమే బ్రిక్స్ అంతమైంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

అక్రమ వలసదారులను రప్పించేందుకు సిద్ధం: మోదీ

అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను వెనక్కు రప్పించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ ప్రకటించారు. ఎవరైనా అక్రమంగా వేరే దేశంలోకి ప్రవేశించి, నివసించే హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. మొత్తం మానవ అక్రమ రవాణా వ్యవస్థపైనే పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాగా, ట్రంప్‌తో భేటీలో అదానీ అంశం చర్చకు వచ్చిందా? అని మోదీని మీడియా ప్రతినిధి ఒకరు ప్రశ్నించారు. రెండు దేశాలకు చెందిన ఇద్దరు ప్రముఖ నేతలు ఎప్పుడూ అలాంటి వ్యక్తిగత అంశాలపై చర్చించరని మోదీ బదులిచ్చారు. ట్రంప్ అమెరికా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చినట్టుగా, తనకు భారతదేశ ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. భారత్‌లో క్యాంపస్‌లు ప్రారంభించాల్సిందిగా అమెరికా విద్యాసంస్థలను ఆహ్వానించారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్ట్, నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బార్డ్, బిలియనీర్ ఎలాన్ మస్క్‌తో మోదీ సమావేశమయ్యారు.

# కాంగ్రెస్ బిజెపి/ప్రధాని మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు. బీజేపీ నేతల ఆగ్రహం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15**



హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగుణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ప్రధాని టార్గెట్‌గా రేవంత్ చేసిన కామెంట్స్ చర్చనీయాంశమయ్యాయి. ప్రధాని మోదీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని సీఎం రేవంత్‌రెడ్డి బాంబ్ పేల్చారు. 2002 వరకు మోదీ ఉన్నత వర్గమేనని అయితే మోదీ గుజరాత్ సీఎం అయ్యాకే, ఆయన కులాన్ని బీసీల్లో కలిపారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ విషయాలన్నీ తెలుసుకునే మాట్లాడుతున్నట్టు రేవంత్ చెప్పుకొచ్చారు. సర్టిఫికెట్ ప్రకారమే మోదీ బీసీ అని.. మోదీ వ్యక్తిత్వం మాత్రం అగ్రకులమని ఆయన విమర్శించారు. మోదీపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు సరికాదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని.. అవగాహన లేని వ్యాఖ్యలపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. రేవంత్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుటుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. ప్రధాని కన్వర్టెడ్ బీసీ అంటూ రాహుల్ గతంలో చేసిన కామెంట్స్‌నే రేవంత్ రెడ్డి రిపీట్ చేస్తున్నారని బీజేపీ విమర్శించింది. మోదీ కులంపై మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ కులం ఏంటో, మతం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు ఎంపీ రఘునందన్ రావు మొత్తానికి ప్రధాని కులంపై అటు రేవంత్ వ్యాఖ్యలు చేయడం ఆయన వ్యాఖ్యలకు బీజేపీ నేతల కౌంటర్లతో ఒక్కసారిగా తెలంగాణ రాజకీయం వేడెక్కింది.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరి కాదు..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



తొగుట :సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరి కాదని తొగుట మండల శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సభ్యులు ఆరోపిం చారు. శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల వనరుల కేంద్రం వద్ద మధ్యాహన భోజనం విరామ సమ యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేగుంటలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఇద్దరు సిఆర్పిలు విధి నిర్వహణలో భాగంగా పనిపై వెళ్ళుచుండగా ప్రమాదం జరిగి శుక్రవారం మృతి చెందారు. ఇందుకు నిరసనగా వారి దగ్గరికి వెళ్లిన సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసులు అక్రమంగా వారిని అరెస్టు చేశారని అవేదన వ్యక్తం చేశారు. వారి అరెస్టుకు ఖండిస్తూ మండల వనరుల కేంద్రం వద్ద మధ్యాహ్న భోజనం విరామ సమయంలో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# రూ. 4 వేల కోట్ల విలువైన జయలలిత ఆస్తులు ప్రభుత్వానికి అప్పగింత




పరప్పన/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో జయలలిత ఆస్తుల జప్తు ఇప్పటి వరకు బెంగళూరు పరప్పన అగ్రహార జైలులో ఉన్న ఆస్తులు 10 వేల చీరలు, 750 జతల పాదరక్షలు, 27 కిలోల బంగారం సహా మరెన్నో ఆస్తులు బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో భద్రపరిచిన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను కోర్టు అధికారులు నిన్న రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. వీటిలో 10 వేల చీరలు, 750 జతల పాదరక్షలు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు ఉన్నాయి. వీటిని భారీ భద్రత మధ్య ఆరు ట్రంకు పెట్టెల్లో తరలించారు. న్యాయమూర్తి హెచ్ఎన్ మోహన్ సమక్షంలో వాటిని అధికారులకు అప్పగించారు. ఆదాయానికి మించి ఆస్తులకు సంబంధించిన కేసు 2004లో తమిళనాడు నుంచి కర్ణాటకకు బదిలీ అయింది. ఈ క్రమంలో అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను కర్ణాటకకు తరలించి బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో ఇప్పటి వరకు భద్రపరిచారు. జప్తు చేసిన సమయంలో ఈ ఆస్తుల విలువ రూ. 913.14 కోట్లుగా అధికారులుఅంచనావేయగా,ఇప్పుడు కనీసంరూ. 4వేలకోట్లుగా ఉండొచ్చని సమాచారం.

## ఏనుగుల దాడిలో మృతి చెందిన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, కందులవారిపల్లె ఉపసర్పంచ్ రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులు ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌ను కలిశారు.









ఉండవల్లి:నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15

పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా ఉండే రాకేష్ చౌదరి మృతిచెందడం నన్ను కలచి వేసింది. ఆయన మృతి పార్టీకి తీరని లోటు. ఏనుగుల దాడిచేయడంతో ఆయన మరణించడం దిగ్భ్రాంతికి గురిచేసింది. రాకేష్ చౌదరి పార్టీ పటిష్టత కోసం ఎంతో కృషిచేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు. మీకు అన్నివిధాల అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా రాకేష్ కుమార్తెని ముద్దాడిన లోకేష్... కుటుంబ నేపథ్యాన్ని వాకబు చేశారు.

## ప్రజల మేలుకోరి మనం చేసే మంచి పనుల్లో దైవం నిలిచి ఉంటారుసమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి



గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15

పేద ప్రజల అభ్యున్నతికి,కష్టంలో ఉన్నవారికి మనం నిష్కల్మషమైన మనస్సుతో నిస్వార్థంగా చేయూతనిచ్చి వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి చిత్తశుద్ధితో మనం చేసే ప్రతీ పని వెనుక ఆ దైవం యొక్క మంగళకరమైన దివ్యాశీస్సులు సర్వావస్థల్లోను ఉంటాయన్నది వాస్తవమని వైయస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త,టీఎన్ఆర్ విద్యా సంస్థల అధినేత తిప్పల దేవన్ రెడ్డి అన్నారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)69వ వార్డు పరిధిలో ఉన్న హరిజన జగ్గయ్యపాలెంలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ సీతారాముల స్వామి వారి పరస మహోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తిప్పల దేవన్ రెడ్డి హాజరై శ్రీ స్వామివారిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు,ఈ మహత్తరమైన వేడుకలో వైయస్సార్‌సీపీ వార్డు అధ్యక్షులు బోగాది సన్యాసిరావు(సన్నీ),వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గుడివాడ లతీష్,గొందేశి ప్రకాష్ రెడ్డి,ముత్తైదువులు, మహిళలు,గృహిణులు, ఆలయ కమిటీ ప్రతినిధులు,సభ్యులు,భక్తులు,వైయస్సార్‌సీపీ శ్రేణులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల వారిని దర్శించుకోవడం జరిగింది.

# ఖేడ్ లో సిండికేట్ దందా..

-పాత స్టాకు కొత్త రేటు..
-రోడ్డుపైనే తాగి పడుతున్న యువకులు..
-వైన్ షాప్ లో పనిచేస్తున్న బాల కార్మికులు..




నివాస్ న్యూస్ నారాయణఖేడ్ ప్రతినిధి ఫిబ్రవరి 15

నారాయణఖేడు తో పాటు అన్ని మండలాల్లోని వైన్స్ దుకాణాలు సిండికేట్ అయ్యాయి. వైన్స్ దుకాణాలు మండలంలోని గ్రామాలలో బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి ప్రతిరోజు వైన్ షాప్ నుంచి ఇష్టానుసారంగా మద్యం అమ్ముతున్నారు. క్వార్టర్ కు 20 నుంచి 30, ఆఫ్ బట్టలకు 50 నుంచి 60, ఫుల్ బాటిల్ కు 100 నుంచి 160 వరకు బెల్ట్ షాపులు వసూలు చేస్తున్నారు. ఇంత తతంగం నడిచిన ఎక్స్సైంజ్ అధికారులు పట్టించుకున్న దాఖలు లేవు. స్థానిక పోలీసులు, ఎక్సేంజ్ పోలీసులు నెల నెల మామూలు వసూలు చేస్తున్నారు. లేదంటే కేసులు నమోదు చేస్తామని బెల్టు షాపుల దుకాణాల యజమానులకు బెదిరిస్తున్నారు. నారాయణఖేడ్ తో పాటు, మనూర్, నాగల్ గిద్ద, సిర్గాపూర్, కల్హేరు, కంగ్టీ, నిజాంపేట, పెద్ద శంకరంపేట, రేగోడు, న్యాల్కల్ వైన్ షాపులు నారాయణఖేడ్ పరిధిలోనికి వస్తాయి. ఈ వైన్ షాప్ లలో బెల్టు షాపు దందా జోరుగా సాగుతున్నాయి. నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్ పేట్ దుర్గ భవాని వైన్స్ దుకాణంలో కొత్త స్టాకు మాత్రమే కొత్త రేట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పటికీ పాత బీర్లు తో పాటు మద్యాన్ని కొత్త ధర అమ్ముతున్నారు. ఇదేట్లా నీ వైన్ షాప్ అధికారులకు అడుగుతే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని బెదిరిస్తున్నారు. పాత స్టాకు కొత్త ధర ఎందుకు తీసుకుంటున్నవంటే ఇష్టముంటే తీసుకో లేకుంటే లేదని వైన్ షాపు యజమానులు ఇష్టానుసారంగా బెదిరిస్తున్నారు. ఎక్సేంజ్ అధికారులకు ఇంత తెలిసినప్పుడు కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇదొక నారాయణఖేడ్ నియోజకవర్గంలోనే దందా కొనసాగుతుంది. వైన్ షాపుల్లో బాల కార్మికులు పనిచేస్తున్న సందర్భాలు అనేక ఉన్నాయి. నారాయణఖేడ్ పట్టణం తో పాటు మండలాలలో ఎక్కడబడితే అక్కడ తాగినోళ్లకు తాగినంత గ్రామాలలో కోడి కూయక ముందే బెల్ట్ షాపులు తెలుసుకుంటున్నాయి. ఒకప్పుడు చాయి తాగే వ్యక్తులు దానికి బదులు మద్యం తాగుతున్నారు. మద్యం తాగి అనారోగ్యాలకు గురై యవ్వనం వయసులోని చిన్నపిన్నమవుతున్నారు. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులకు పట్టించుకున్న దాఖలు లేవు. మామూళ్ల మత్తులోనే ఎక్స్సైంజ్ అధికారులు ఉండడంతో మాకేమి భయం అంటూ బెల్టు షాప్ యజమానులు దర్జంగా బెల్ట్ షాపులు నడుపుతున్నారు. బెల్ట్ షాపు యజమానులతో కుమ్మక్కై దందాజోరుగాకొనసాగిస్తున్నారు. గ్రామాలో మద్యం ఏరులై పారుతున్నాయి. నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని మంగల్ పేట్ వైన్స్ ఉంది ప్రతిరోజు రోడ్డుపైన తాగి పడుతున్నారు. అయినా తాగిన మత్తులో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బెల్ట్ షాపును అర్టికట్టాలని నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదైంది. తనపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి తనను కించపరచారంటూ సినీ నటి మాధవి లత, జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సైబరాబాద్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. కాగా న్యూఇయర్ వేడుకల సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి, మాధవి లత మధ్య మాటల యుద్ధం నడిచిన సంగతి తెలిసిందే.

## తుళ్లూరులో క్యాన్సర్ ఆసుపత్రికి హీరో బాలకృష్ణ గ్రీన్ సిగ్నల్



విజయవాడ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15

అమరావతి రాజధాని పనుల్ని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న వేళ తన వంతుగా సీఎం చంద్రబాబు కు మాట ఇచ్చేసారు. తెలుగుదేశంనేత బాలకృష్ణ, బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరిం చనున్నామని,ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. ఇవాళ పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ తెలిపారు. పీడియాట్రిక్ వార్డు, ఐసీ యూను ప్రారంభించడం సంతోషంగా ఉందని బాలకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. క్యాన్సర్‌తో ఎంతో మంది బాధపడుతున్నారు. ఇప్పటివరకు 200 మంది చిన్నారులకు బోన్ మార్పిడి చేశామని, ఆర్థిక స్థోమత లేని వారికి వైద్యం అందిం చడమే మా బసవతారకం ఆస్పత్రి లక్ష్యమని, బాలకృష్ణ తెలిపారు.

# ఇసుకతో చట్ట ప్రకారం మానవ వనరుల శక్తితో ప్రభుత్వం పని చేయాలి

## ప్రతి కూలికి రోజువారి వేతనం 2000 రూపాయలు కాంట్రాక్ట్ నుంచి చెల్లించాలి : సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 15



చట్ట ప్రకారం ఇసుక తవ్వకాలు గోదావరి నది పరివాహక ప్రాంతంలో,ఇతర ప్రాంతాల్లో, రైతుల పట్టా భూమి లో ఇసుక తవ్వకాలు మానవ శక్తి తో శ్రామికుల తో ప్రభుత్వం ప్రభుత్వం,అధికారులు ఇసుక తవ్వకాలు జరిపి ప్రతీ రోజూ వేతనం 2000 అందించాలని సుప్రీం కోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా కి హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ కి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రులు అమిత్ షా కి కిషన్ రెడ్డి కి, బండి సంజయ్ కి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వ గనుల శాఖ మంత్రి కి వినతి పత్రాలు పంపి నట్లు పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో ప్రకృతి జలాలు సమతుల్యాన్ని దెబ్బ తినకుండా ప్రకృతి వనరులు కాపాడుకుని లోకల్ శ్రామికులు కు రెండు వేల రూపాయలు వేతనం ఇవ్వాలని ఈ ప్రాంత శ్రామికుల కళ్ళలో జీవితాలకి ఆనందం , సంతోషం అందించాలని వినతి పత్రం లో విజ్ఞప్తి చేశారు. ఇసుక తవ్వకాలు రవాణా లారీలు చట్ట ప్రకారం రవాణా జరపాలని ఓవర్ లోడ్ ఇసుక రవాణా చేసే లారీలు వేగంగా వెళ్లి కొన్ని వందల మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది అని వారి కుటుంబ సభ్యులకు ఇసుక కాంట్రాక్టర్ ప్రతీ కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో రైతుల పంట పొలాలు మిర్చి , పంటలు కాటన్ , మినుము , కంది పొగాకు పంటలు ఇసుక రవాణా లారీల కారణంగా నష్ట పోయిన రైతులు కు సరైన నష్ట పరిహారం చెల్లించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. వందల కోట్ల రూపాయల ఇసుక తరలించి ప్రభుత్వం కళ్ళు కప్పి ప్రజలను ఇసుక కాంట్రాక్టర్లు దోచుకుని ప్రజల ఆరోగ్యాలు ను నాశనం చేస్తున్నారని, రైతుల ఆర్థిక వ్యవస్థ ను పాడు చేస్తున్నారని రోడ్లను సర్వ నాశనం చేస్తున్నారు అని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇసుక సొమ్ము ఈ ప్రాంత ప్రజలది సోకు బినామీ దార్లు పేరు మీద ఇతర నాన్ లోకల్ కాంట్రాక్టర్లు దోచుకుని ఇక్కడ ప్రజల , లోకల్ శ్రామికులు శ్రమను చట్ట ప్రకారం ఉపాధి అవకాశాలు కల్పించకుండా కోట్ల రూపాయల ప్రకృతి వనరులు దోచుకుని ఇక్కడ లోకల్ శ్రామికులు శ్రమను నిరుపయోగంగా చేస్తూ, బ్రిటిష్ ప్రభుత్వం కన్నా దారుణంగా ప్రవర్తిస్తూ ప్రజలను ప్రకృతిని దోచుకుంటున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైకోర్టు సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

నివాస్ న్యూస్ ప్రతినిధి




ముదిగొండ : జాతీయ రహదారిపై గ్రానైట్ నాపరాళ్ల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఖమ్మం జిల్లా ముదిగొండ శివారు హైవేపై జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం సమీపాన ఉన్న ఓ గ్రానైట్ పరిశ్రమ నుంచి శుక్రవారం ఉదయం గ్రానైట్ నాపరాళ్లను డీసీఎం వ్యాన్‌లో లోడ్ చేసుకొని, డ్రైవర్‌తో సహా 10 మంది కూలీలు ఖమ్మం-కోదాడ హైవేపై, ఖమ్మం వైపు బయలుదేరారు. ముదిగొండ డీసీఎం ఓవర్ లోడ్ వల్ల శివారు ప్రాంతంలో టైరు వీల్ తిరగడంతో వాహనం పల్టీ కొట్టింది. గ్రానైట్ రాళ్లు కూలీల మీద పడటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వారిలో గుండాల మండలం కొమురారం గ్రామానికి చెందిన బానోతు హుస్సేన్ (30), డోర్నకల్ మండలం అన్నారం గ్రామానికి చెందిన గుగులోతు వీరన్న (28) ఉన్నారు. కూలీలు రామదాసు, కర్ణ, అశోక్, కుమార్, సుందర్, రవి, వినోద్‌లకు కాళ్లు, చేతులు సహ శరీర భాగాలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ముదిగొండ పోలీసులు సంఘటనా స్థలానికి చేరు కొని క్షతగ్రాతులను 108లో ఖమ్మం ప్రభుత్వ ఆస్ప త్రికి తరలించారు. వీరందరూ ఖమ్మం ఇండ స్ట్రియల్ ఏరియాలో నివాసం ఉంటూ కూలీలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదం వారి కుటుంబాల్లో విషాదం నింపింది. ఘటనపై కేసు నమోదు చేసినట్టు సీఐ ఓ మురళి తెలిపారు.

డీసీఎం బోల్తా ఘటనపై మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం దిగ్భ్రాంతి

డీసీఎం బోల్తా పడిన ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలకు సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను ఆదేశించారు.

# మహా కుంభమేళా గడువు పొడిగించండి: అఖిలేష్ యాదవ్

నివాస్ న్యూస్ ప్రతినిధి



హైదరాబాద్ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగున్న మహా కుంభమేళాకు కోట్లాది భక్తులు పోటెత్తుతున్నారు. అక్కడికి వెళ్లే రైళ్లతోపాటు రహదారులు కిక్కిరిసి పోయాయి. దీంతో కొందరు భక్తులు కుంభమేళాకు వెళ్లలేకపోవడంపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ స్పందించారు. ఈ నేపథ్యంలో మహా కుంభమేళా గడువును పొడిగించాలని యూపీ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. 'ఇప్పుడు చాలా మంది మహా కుంభ్‌కు వెళ్లాలని కోరుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో మహా కుంభ్ సమయ పరిమితిని ప్రభుత్వం పొడిగించాలి' అని అన్నారు. కాగా, గతంలో మహా కుంభ్, కుంభమేళా 75 రోజులు కొనసాగినట్లు అఖిలేష్ యాదవ్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న మహా కుంభమేళా గడువు తక్కువగా ఉందని చెప్పారు. మహా కుంభమేళకు వెళ్లలేని భక్తుల కోసం గడువును ప్రభుత్వం పొడిగించాలని కోరారు. గత నెలలో కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి సంఖ్యను ప్రభుత్వం దాచిందని ఆయన ఆరోపించారు.

## క్యాబినెట్ విస్తరణ నా ఒక్కడి నిర్ణయం కాదు : సీఎం రేవంత్ రెడ్డి

నివాస్ న్యూస్ ప్రతినిధి



హైదరాబాద్ : ప్రధాని మోడీని కించపరిచేలా మాట్లాడలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఆయన రాహుల్ గాంధీ భేటీ అనంతరం మీడియాతో చిట్ చాట్ లో పాల్గొన్నారు. తెలంగాణలో కులగణన దేశానికే రోడ్డు మ్యాప్ అన్నారు. ఎవరు ఏమనుకున్నా ఎలాంటి విమర్శలు చేసినా నేను పట్టించుకోనని తెలిపారు. నాపై అబద్ధపు ప్రచారాలు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు. నేను ప్రధానిని కించపరచలేదు. కులగణన పై రాహుల్ గాంధీకి వివరించాను. ప్రతిపక్షాలు కులగణన పై అనవసర రాద్ధాంతం చేస్తున్నాయి. క్యాబినెట్ విస్తరణ నా ఒక్కడి నిర్ణయం కాదు. నేను కొందరికీ నచ్చకపోవచ్చు.. తనను కొందరూ అంగీకరించకపోవచ్చు అన్నారు. అయినా తన పని తాను చేసుకుపోతున్నానని తెలిపారు. రాజకీయ కోణంలో కాదు.. ప్రజాకోణంలోనే కులగణన జరిగిందని తెలిపారు. అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంట్ లో బిల్లు తీసుకొస్తామని తెలిపారు.

# తుది దశకు సచివాలయాల రేషనలైజేషన్

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి : గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల రేషనలైజేషన్ ప్రక్రియ తుది దశకు చేరింది. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సచివాలయాల శాఖకు సంబంధించిన నూటికి నూరు శాతం ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అంతకుముందు ఈ నెల 17న ప్రభుత్వం తరపున ఆ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, గ్రామ, వార్డు సచివాలయాలశాఖ ఉన్నతాధి కారులు, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలతో కీలక భేటీ నిర్వహించను న్నారు. కీలక భేటీలో ఆయా సంఘాల నుంచి వచ్చే వినతులు, సూచనలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం ఈ ప్రక్రియకు సంబంధించి ఎలా ముందుకు వెళ్తే బాగుంటుందనే అంశంపై తుది నివేదికను గ్రామ, వార్డు సచివాలయశాఖ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి ఇవ్వనున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, సచివాలయ ఉద్యోగ సంఘాలతో కీలక సమావేశం కావడంతో ఆయా సంఘాల సభ్యుల నుంచి, క్షేత్రస్థాయిలో రేషనలైజేషన్ ప్రక్రియలో ఎలా ముందుకు వెళ్తే బాగుంటుంది? ఉద్యోగ సంఘాలుగా ప్రభుత్వం ముందు ఏయే అంశాలు పెట్టాలి? ఏయే విషయాల్లో ప్రభుత్వ వైపు నుంచి వచ్చే ప్రతిపాదనల్లో ఏమైనా మార్పులు, చేర్పులు చేస్తే అత్యధిక శాతం ఉ ద్యోగులకు లబ్ధి చేకూరనుంది అనే అంశాలపై ఉద్యోగ సంఘాలు దృష్టి సారించాయి. ఇందులో భాగంగా గ్రామ సర్వేయర్ల యూనియన్ ఒక అడుగు ముందుకేసి ఇతర శాఖల్లోకి వెళ్లేందుకు గ్రామ సర్వేయర్లు ఎవరైనా ఆసక్తిగా ఉన్నారా? అనే అంశంపై అంతర్గతంగా ఆన్‌లైన్‌లో ఉద్యోగులతో ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా గ్రామ సర్వేయర్లుగా ఉంటూనే టెక్నికల్ హోదా ఇస్తూ ప్రమోషన్ ఛానెల్ ఇస్తే బాగుంటుందా? లేక ఇతర డిపార్టుమెంటుల్లోకి వెళితే బాగుంటుందా? అనే విషయంపై లోతుగా ఆయా సంఘాలు సభ్యులతో చర్చిస్తున్నట్లు తెలిసింది. రేషనలైజేషన్ గురించి ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమినిటీస్ కార్యదర్శుల




సేవలు, ఇంజినీరింగ్ శాఖల్లో, వెల్ఫేర్ అసిస్టెంట్ల సేవలను సాంఘిక సంక్షేమం, వెనుకబడిన, గిరిజన సంక్షేమ శాఖల్లో వినియోగించుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అలాగే వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీల యూనియన్ కూడా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుకు తీసుకురానున్నట్లు తెలిసింది. ఇందులో ప్రధానంగా హేతు బద్ధీకరణ కన్నా ముందుగానే జిల్లాల వారీ సీనియారిటీ జాబితాలను రూపొందించి ప్రమోషన్ కల్పించాలని, జీఎస్‌డబ్ల్యుఎస్‌లో ఇంతవరకు ప్రమోషన్ కల్పించిన వీఏఏ, ఏహెచ్ఏ, వీఎస్ఏ, ఏఎన్ఎమ్‌లాగా తమకు కూడా సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్‌కు సమానమైన హోదాలో ప్రమోషన్ ఛానెల్ కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించనున్నట్లు తెలిసింది. మున్సిపల్ శాఖ కింద తమ నియామకం జరిగినప్పటికీ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ లకు ఉపాధితోపాటు సంక్షేమ పథకాల అమలు లో కీలకపాత్ర తాము పోషిస్తున్న నేపథ్యంలో తమకు ప్రమోషన్ ఛానెల్ ఇతర అన్ని శాఖల్లో ఎంపిక చేసుకునేందు కు అవకాశాన్ని కల్పిం చాలని కోరనున్నట్లు తెలిసింది.

# షష్ట షణ్ముఖ ఆలయ యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కల్యాణ్

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దక్షిణ భారతదేశ ఆధ్యాత్మిక పర్యటన ముగిసింది. తమిళనాడులోని తిరుత్తణి క్షేత్ర సందర్శనతో పవన్ కల్యాణ్ చేపట్టిన షష్ట షణ్ముఖ యాత్ర ముగిసింది. ఈ ఉదయం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని పవన్ కల్యాణ్ సందర్శించారు. ఆలయ అధికారులు, అర్చకులు పవన్ ను పూలమాలలు, శాలువాతో సత్కరించి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయానికి అనుగుణంగా మురుగన్ కు పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు



చెల్లించుకున్నారు. ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ ఆయన తనయుడు అకీరా నందన్, మిత్రుడు టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్ సాయి ఉన్నారు.

# ఉపగ్రహ ప్రయోగ వాహనం నిర్మాణంలో అదాని గ్రూప్

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ: స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్ వి) కాంట్రాక్టు కోసం షార్ట్‌లిస్ట్ చేయబడిన కంపెనీలలో అదాని గ్రూప్ కూడా ఉంది. అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ అండ్ టెక్నాలజీస్ గణనీయమైన వాటాను కలిగి ఉన్న ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్, కేంద్ర ప్రభుత్వానికి చెందిన భారత్ డైనమిక్స్ లిమిటెడ్ , హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ షార్ట్‌లిస్ట్‌లో ఉన్నాయి. ఇస్రో అభివృద్ధి చేసిన ఎస్ఎస్ఎల్ వి 500 కిలోల వరకు బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూమి కక్ష్యలోకి ప్రవేశపెట్టగలదు. 2023లో ఎస్ఎస్ఎల్ వి విజయవంతమైన ట్రయల్ తర్వాత, కేంద్రం దాని నిర్మాణాన్ని ప్రైవేట్ రంగానికి



అప్పగించడానికి చర్యలు ప్రారంభిం చింది. సుమారు 20 కంపెనీలు ఆసక్తిని వ్యక్తం చేశాయి. 2030 నాటికి ఎస్ఎస్ఎల్ విల మార్కెట్ ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తుందని అంచనా వేయబడింది. స్పేస్‌ఎక్స్ వంటి కంపెనీలు ఈ రంగంలో ముందున్నాయి. గతంలో ఇస్రో యొక్క ఉపగ్రహ బస్సు సాంకేతికతను ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్‌కు అప్పగించారు. అంతరిక్ష రంగంలో కూడా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం మోడీ ప్రభుత్వ విధానంగా ఉంది.

# ఏఐ టెక్నాలీజీపై ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ కామెంట్స్


నివాస్ న్యూస్ ప్రతినిధి

ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీని భారత్ సరిగా అందిపుచ్చుకోవడం లేదని, దీనిపై మోడీ ప్రభుత్వం మాటలే కానీ చేతలు లేవని కాంగ్రెస్ నేత రాహుల్ గాం ధీ అన్నారు. డ్రోన్‌లు, ఏఐ లాంటి కొత్త సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు మనకు బలమైన పునాది కావాలని ఆయన సూచించారు. డ్రోన్ సాంకేతికతను వివరిస్తూ తాజాగా ఎక్స్ లో ఒక వీడియోను పోస్టు చేశారు. డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చాయి. బ్యాటరీలు, మోటార్‌లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయని రాహుల్ అన్నారు. డ్రోన్‌లు కేవలం సాంకేతికత మాత్రమే కాదని, బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలని చెప్పారు. దీన్ని గ్రహించడంలో ప్రధాని మోడీ విఫలమయ్యారని తెలిపారు. ఏఐపై ప్రధాని ప్రసంగాలకే పరిమితమవుతుంటే.. మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికత వైపు పరుగులు పెడుతున్నాయి. కొత్త సాంకేతికను అందిపుచ్చుకోవడంలో మనకు బలమైన పునాది కావాలి. ఈ పునాదిని ఏర్పరచుకోవాలంటే.. వట్టి మాటలు కాదని. దానికి చేతలు కావాలని



ఆయన అన్నారు. దేశంలో ప్రతిభ కలిగిన ఇంజనీరింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో మనం విఫలమవుతున్నాం.

# హిట్టొచ్చినా ఛాన్సుల్లేవ్.. హీరోయిన్‌ని టార్గెట్ చేసారా?



పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? పరిశ్రమలో మేల్ డామినేషన్ ని ప్రశ్నించే నటీమణులకు అవకాశాలు దాదాపు లేనట్టే. ఎదురు దాడికి దిగడం, నిలదీయడం వంటివి సమస్యలను సృష్టిస్తాయి. సృజనాత్మక పరిశ్రమలో చాలా లౌక్యం అవసరం. అలాంటి వారికి మాత్రమే మనుగడ ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా రచ్చ చేసే నటీమణులను ఇండస్ట్రీ టార్గెట్ చేస్తుంది. అలాంటి ఒక సమస్యను మలయాళ పరిశ్రమలో పార్వతి తిరువోతు ఎదుర్కొన్నారా? అంటే.. అవుననే తన నుంచి సమాధానం. పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? అని ప్రశ్నిస్తే... ఎంపికల విషయంలో సెలక్టివ్ గా ఉండటం ఒక కారణమైతే, కొందరు హీరోలతో తాను నటించనని చెప్పడం మరో కారణమని కూడా పార్వతి స్వయంగా తెలిపారు. అలాగే మలయాళ చిత్ర పరిశ్రమలో తాను ఎదుర్కొన్న ఇతర సవాళ్ల గురించి బహిరంగంగా చర్చించారు. విజయాలు అందుకున్నా.. పరిమితంగానే అవకాశాలొస్తున్నాయి. కొందరు నటులతో నేను నటించలేదు. దానివల్ల వాళ్లు అవకాశాలివ్వరు.. అని పార్వతి అన్నారు. తాను కూడా వారితో పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదు. తన కంటూ కొన్ని నిబంధనలు ఉన్నాయని అంగీకరించింది. కొందరిని కాదనుకునే కొనసాగాలనే తన నిర్ణయంలో స్థిరంగా ఉన్నానని తెలిపారు. కొన్ని ఎదురు దెబ్బలు, అవకాశాల్లేకపోవడం కూడా స్వావలంబన వైపు ఆలోచించేలా చేసాయని పార్వతి అన్నారు.˝కుల్ అవకాశాలు కోల్పోవడం గురించి తాను ఇంతకుముందు కూడా మాట్లాడానని చెప్పిన పార్వతి.. అది ఇప్పటికీ ఒక కీలకమైన సమస్యగానే ఉందని అన్నారు. పరిశ్రమలో ఒకరిని సైలెంట్ చేయడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి వారికి పని లేకుండా చేయడం అని తాను నమ్ముతోంది. అవకాశాలు లేకుండా ఎవరైనా నటీనటులు స్కిల్‌ని పెంచుకోలేరని పార్వతి అన్నారు. తమిళం, తెలుగు, హిందీ చిత్రాలలో నటించినా.. మలయాళంలో తనకు లభించిన అవకాశాలు తాను ఊహించిన దానికంటే చాలా తక్కువగా ఉన్నాయని పార్వతి వివరించింది. నేను కొందరితో నటించలేదు. వారు సహజంగానే అవకాశాలివ్వరు. కేవలం హీరోలే కాదు సాంకేతిక నిపుణులు కూడా అవకాశాలు రాకుండా చేస్తారని పార్వతి అన్నారు.

# ప్రముఖ నటుడిని పెళ్లాడిన టాలీవుడ్ హీరోయిన్

ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో అడివి శేష్ సరసన నటించింది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్, నారా రోహిత్ లాంటి యువహీరోల చిత్రాల్లోను నటించింది. ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! జన్నే తు యా జానే నా, ధోబీ ఘాట్, బాఘి 2, దమ్ మారో దమ్ వంటి చిత్రాలలో తన పాత్రలతో యువతరంలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ప్రతీక్ బబ్బర్ బాలీవుడ్‌లో అత్యంత పాపులర్ నటులలో ఒకరు. అతడు ప్రియా బెనర్జీతో చాలా కాలంగా డేటింగ్‌లో ఉన్నాడు. ప్రేమికులరోజున (14 ఫిబ్రవరి 2025న) నటి ప్రియా బెనర్జీని వివాహం చేసుకున్నాడు. ఈ జంట తమ వివాహాన్ని ధృవీకరిస్తూ కొన్ని పెళ్లి ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. దివంగత నటి స్మితా పాటిల్ ఇంటి వెలుపల మీడియాను ఈ జంట పలకరించారు. ప్రతీక్ ఇంట్లోనే వివాహ వేడుక జరిగింది. ఇటీవల నవ వధువు ప్రియా బెనర్జీ తన ఇన్‌స్టాలో పెళ్లికి సంబంధించిన కొన్ని గ్లింప్స్‌ను షేర్ చేసారు. ఈ పెళ్లిలో ప్రతీక్ బబ్బర్ పెళ్లి మండపానికి వచ్చి ఆచారాల కోసం తన పక్కన కూర్చోవడం చూసి ప్రియా భావోద్వేగానికి గురైన క్షణానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. వివాహానంతరం నవవధూవరులు పార్టీ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ప్రతీక్ – ప్రియా పెళ్లిలో ఎంపిక చేసిన అతిథులు.. సన్నిహితులు, కుటుంబ సభ్యుల నుండి శుభాకాంక్షలను అందుకున్నారు. వేదికపై పాటల కార్యక్రమం ఆకట్టుకుంది. రకుల్ ప్రతీక్ బబ్బర్ పాపులర్ సినీకుటుంబం నుంచి వచ్చిన నటవారసుడు. రాజ్ బబ్బర్ – దివంగత నటి స్మితా పాటిల్ దంపతుల కుమారుడు. అతడి తల్లి ప్రసవ సమస్యల కారణంగా మరణించడం ఒక విషాదం. తన తల్లితో సమయం గడపకపోయినా ప్రతీక్ ఎల్లప్పుడూ ఆమెపై ఎంతో ప్రేమాభిమానాలను చాటుకుంటూనే ఉన్నాడు.



పెళ్లిలోను తన తల్లిని సంస్మరిస్తూ నివాళులర్పించాడు. ఈ పెళ్లిలో, తరుణ్ తహిలియాని రూపొందించిన కస్టమ్ వివాహ దుస్తులలో నవవధూవరులు కనిపించారు. ఎంత వస్తే హిట్? టాలీవుడ్ లో ప్రియా జోరు: టాలీవుడ్ లో పలు చిత్రాల్లో తనదైన అందం, నటనతో ఆకట్టుకుంది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్ చిత్రంలో నటించింది. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ గ్లామరస్ పాత్రలో ఆకట్టుకుంటుంది. ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడివి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియాలలోను స్పీడ్ గా ఉంది.

# తండేల్ కు మరో వారం కలిసొచ్చిందిగా!


ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య ఇప్పుడు తండేల్ సినిమా సక్సెస్ తో ఫుల్ జోష్ మీదున్నాడు. చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశ్వరం గ్రామానికి చెందిన కొందరి మత్స్యకారుల జీవితంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతుంది. రూ.100 కోట్ల మార్క్ దిశగా పరుగులెడుతున్న తండేల్ సినిమాకు పోటీ ఏమీ లేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి రన్ తో కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా నిన్న తెలుగులో రెండు సినిమాలు రిలీజ్ అయ్యాయి. అవి బ్రహ్మ ఆనందం మరియు విశ్వక్ సేన్ లైలా సినిమాలు. అయితే ఈ రెండు సినిమాలకూ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ రాలేదు. బ్రహ్మ ఆనందం యావరేజ్ అంటుంటే,



లైలాను మాత్రం డిజాస్టర్ గా తేల్చేశారు. దీంతో ఈ అంశం తండేల్ కు కలిసిరానుంది. బాలీవుడ్ నుంచి ఛావా రిలీజైనప్పటికీ ఆ ఎఫెక్ట్ టాలీవుడ్ లో పెద్దగా ఉండదు. ఎలాగూ తెలుగు ఆడియన్స్ సపరేట్ గా ఉంటారు కాబట్టి బాలేని సినిమాలైన బ్రహ్మ ఆనందం, లైలా సినిమాలకు వెళ్లడం కంటే అవసరమైతే మరోసారైనా తండేల్ సినిమాకే వెళ్తారు. మొత్తానికి ఈ రెండు సినిమాలకు మంచి టాక్ రాకపోవడంతో క్రమంగా తండేల్ కు టికెట్ సేల్స్ పెరుగుతున్నాయి.

## నివాస్ న్యూస్ సినిమా

# బాలీవుడ్ రొమాంటిక్ మూవీలో శ్రీలీల



ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్‌లో పెళ్లి సందడి సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే తమిళ్‌లో శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న పరాశక్తి సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. కోలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న ఈ అమ్మడు త్వరలోనే హిందీలోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. కంటే ముందు నాగీ మరో చిత్రమా? బాలీవుడ్‌లో రొమాంటిక్ మ్యూజికల్ ఆషికి ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఉంది. ఇప్పటి వరకు వచ్చిన రెండు పార్ట్‌లు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇటీవల ఆషికి 3 సినిమాను ప్రకటించారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఆషికి 3 సినిమా రూపొందబోతుంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యి షూటింగ్ ప్రారంభం అయిందనే వార్తలు వస్తున్నాయి.